క్లుప్తంగా

ఘనంగా మావుడి జన్మదిన వేడుకలు



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న రంగునాయుడు

మక్కువ: వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మావుడి రంగునాయుడు పుట్టినరోజు వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ఎంఆర్ఎస్ యూత్ సభ్యులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పద్మశ్రీ థియేటర్ వద్దకు పెద్ద ఎత్తున సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు చేరుకొని రంగునాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వెయ్యి మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.

లక్ష్మీనృసింహ స్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన లక్ష్మీనృసింహ స్వామి

సీతానగరం: మండల కేంద్రంలోని సువర్ణముఖి నది ఒడ్డున వెలసిన వేణుగోపాలస్వామి ఆలయప్రాంగణంలో కొలువైన లక్ష్మీనృసింహ స్వామి గురువారం భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు పి.శ్రీనివాసాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. దూర ప్రాంతాల నుంచి స్వామిని దర్శించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

సక్రమంగా రికార్డుల నిర్వహణ



చాకరాపల్లి పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ సామల

బలిజిపేట: పాఠశాల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంఈఓ సామల సింహాచలం సూచించారు. బలిజిపేట మండలంలోని పి.చాకరాపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన సందర్శించి రికార్డులు, విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో పిల్లలకు మంచి పోషకాహారం అందించాలని నిర్వాహకులకు తెలిపారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ వంటలు వండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.మోహనరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అవ్వా తాతలకు కళ్లజోళ్ల పంపిణీ



కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్న నగేష్‌రెడ్డి

పార్వతీపురంటౌన్: కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అవ్వా తాతలకునేత్రవైద్యాధికారి నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల సచివాలయాల గ్రామాల్లో నిర్వహిస్తున్న అవ్వాతాతలకు చేస్తున్న నేత్రపరీక్షలలో దృష్టిదోషం ఉన్న వారికి కళ్లజోళ్ల కోసం గతంలో సిఫార్సు చేశామని తెలిపారు. వారం దరికీ జిల్లాలోఉన్న నేత్రవైద్య సిబ్బంది ద్వారా 815 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం

సీతంపేట: ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులకు, వ్యాయామం, ఆటల పోటీలపై అవగాహన కల్పిస్తున్నట్టు ఐటీడీఏ స్పోర్ట్స్ ఇన్‌చార్జి జాకాబ్ దయానంద్ తెలిపారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి వ్యాయామం తప్పనిసరి అన్నారు. తద్వారా ఆరోగ్యంగా ఉంటారని క్రీడల్లో రాణించవచ్చన్నారు. చదువులతో పాటు క్రీడలు అవసరమన్నారు. శారీరక, మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ వంటి వాటిపై కోచ్‌లు మెలకువలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



పార్వతీపురం టౌన్: ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: సమస్యల పరిష్కారానికి తీసుకువచ్చిందే జగనన్న సురక్ష కార్యక్రమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. పార్వతీపురం మండలం పరిధిలో గురువారం కృష్ణపల్లి, లక్ష్మీనారాయణపురం గ్రామ సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా ఆచన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 11రకాల సేవలకు చెందిన నూతన ధ్రువీకరణ పత్రాలను ఆయా సచివాలయాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు అందజేస్తూ వారికి కలిగిన ప్రయోజనాన్ని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరమేష్, స్థానిక సర్పంచ్‌లు బోను రామి నాయుడు, జక్కు ప్రవీణ్, తహసీల్దార్ శివన్నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అందరికీ సంక్షేమ పథకాల అమలు



సీతానగరం : వెంకటాపురంలో ధ్రువీకరణ పత్రాల అందజేస్తున్న దృశ్యం

సీతానగరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరికీ సంక్షేమపథకాలు మంజూరు చేయడానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి. శ్రీరాములు, జెడ్పీటీసీ ఎం బాబ్జీ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఆర్ వెంకటాపురంలో ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష గ్రామ సభ జరిగింది. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బి.శ్రీరాములు, జెడ్పీటీసీ ఎం బాబ్జీలు సర్పంచ్ పి.శ్రీనివాసరావు సమక్షంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి. చిట్టిరాజు, మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు పి. ఈశ్వరనారాయణ, సచివాలయ కన్వీనర్లు పి.సూర్యనారాయణ, రామవరం మాజీ సర్పంచ్ పి రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ సీనియర్ రాయకులు వై.గోపాలనాయుడు, ఎంఈఓ-2 ఎంవీ రమణ, ఆర్ఐ ఎస్ శ్రీనివాసరావు, వెలుగు ఏపీఎం ఆర్.శ్రీరాములు ఏపీఓ భాను, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



బలిజిపేట: పెద్దింపేటలో ధ్రువీకరణ పత్రాలు చూపిస్తున్న లబ్ధిదారులు

రంగంపేటలో..

జగనన్న సురక్ష గ్రామసభల ద్వారా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డ్వామా పీడీ కె.రామచంద్రరావు అన్నారు. తహసీల్దార్ ఎన్వీ రమణ అధ్యక్షతన రంగంపేట సచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్‌లు బి.భాస్కరరావు, యు.జయలక్ష్మి, ఎంపీటీసీ వై.అరుణకుమారి సమక్షంలో వందలాదిమంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.

త్వరితగతిన సేవలు

బలిజిపేట: జగనన్న సురక్ష పథకం ద్వారా త్వరితగతిన సేవలు అందుబాటులోకి వచ్చాయని బలిజిపేట ఎంపీపీ నాగమణి అన్నారు. ఈ మేరకు మండలంలోని నారాయణపురం, పెద్దింపేట సచివాలయాల పరిధిలో గురువారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ నాగమణి లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్‌లు సుమలత, జయప్రకాశ్, ఎంపీటీసీలు సాంబమూర్తి, రామకృష్ణనాయుడు, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణే ప్రధానం



విద్యార్థులకు సూచనలిస్తున్న డీఈఓ జగన్మోహన్‌రావు

సీతానగరం: విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన సమస్యలు, వ్యాధి లక్షణాలు వారి చదువు లక్ష్యాలకు అవరోధం కాకూడదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ టి జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు మండలంలోని జోగింపేట బాలికల కేజీబీవీ, గిరిజన ప్రతిభా విద్యాలయం, మరిపివలసలో ప్రభుత్వ సాంఘిక బాలికల వసతిగృహాలను వైద్య సిబ్బందితో కలిసి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేశారు. వైద్యారోగ్య అధికార సిబ్బంది విద్యాలయాల్లో ఎంతమందికి హీమోగ్లోబిన్ పరీక్షలు, ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు? రక్తహీనత, ఇతర ఆరోగ్యపరమైన సమస్యలు ఏవైనా ఉన్నాయా? తెలుసుకునేందుకు విద్యార్థులను పరిశీలించారు. . ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించే ముందు చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై డాక్టర్ జగన్‌మోహన్‌రావు సూచనలు, జాగ్రతలు తెలిపారు. ఏ చిన్న అనారోగ్య లక్షణాలు ఉన్న వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని, సిబ్బంది వెంటనే తగు చికిత్స అందించి విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ బి.ధర్మరాజు, జె.సంధ్య, సూపర్‌వైజర్ జయగౌడ్, వైద్యసిబ్బంది, చైతన్య, గౌరి, లావణ్య, శ్రావణి, చంద్రినాయుడు, వసతి గృహ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడులు నివారించాలి



నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మక్కువ: మణిపూర్ రాష్ట్రంలోని మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జి. కృష్ణ, మండల కన్వీనర్ ఎల్.దాలమ్మ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మణిపూర్‌లో శాంతి నెలకొల్పడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. వెంటనే రాష్ట్రపతి, ప్రధానమంత్రి సరైన నిర్ణయం తీసుకొని మహిళలకు రక్షణగా ఉండాలన్నారు. మహిళలపై దాడులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

సాలూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని సారిక, పట్టుచెన్నూరు సచివాలయాల పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రెడ్డి సురేష్, గొర్లె సత్యవతి, కళ్లేపల్లి త్రినాథ, దండి అనంతకుమారి, సువార్తరావు, దండి శ్రీనివాసరావు, గొర్లె రాజారావు,మువ్వల ఆదయ్య, సువ్వాడ రామకృష్ణ, భరత్‌శ్రీనివాస్, బీసు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే మానవ మనుగడ



ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న జిల్లా ప్రబంధకులు

కురుపాం: ప్రకృతి వ్యవసాయంతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి.షణ్ముఖరాజు అన్నారు. మండలంలోని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో పలు రకాల పంటల సాగులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు ఎంతో మంచి సేవలు అందుతున్నాయని శ్రీవరి, శ్రీరాగి, గులిరాగి, చిరుధాన్యాలు, క్వినోవా, నాన్‌బీటికాటన్, అనంతపురం మోడల్ మొదలగు పంటలను, దేశీ వరి వంగడాలు అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. కేవీకే సేవలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కేవీకే ప్రోగ్రాం మేనేజర్ పాత్రో మాట్లాడుతూ రైతులకు నూతన వ్యవసాయ విధానాలను వినియోగించుకొనేలా అన్ని విధాలా ఉపయోగపడేలా కేవీకే చర్యలు చేపడుతుందని ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి కషాయాలు, ద్రావణాలు, జీవామృతాలు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సైంటిస్టు శ్రీనివాసరాజు, కన్సల్టెంట్ రమాప్రభ, ఎన్ఎఫ్ఏ అన్నపూర్ణ, ఫామ్ మేనేజర్ హరీష్, సీతారాం, నరేష్, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

పేద పిల్లలకు పుస్తకాల వితరణ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కృష్ణమూర్తి

పార్వతీపురంటౌన్: భారతరత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కె. కృష్ణమూర్తి విద్యార్థులకు పుస్తకాలను వితరణగా అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన టౌన్ పరిధిలో గల ప్రభుత్వ బాలికల వసతి గృహంలో 40 మంది పేద పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకాలు, దేశనాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు హాస్టల్ వార్డెన్ కె కుర్మమ్మ సమక్షంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయమ్మ, చిన్నమ్మ, దమయంతి పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగుకు పాటుపడండి

- సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్



విద్యార్థులను ప్రశ్నిస్తూ జవాబులు రాబడుతున్న సబ్ కలెక్టర్

పాలకొండ రూరల్: ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కల్పిస్తున్న వసతుల సద్వినియోగపర్చుకుని పిల్లల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేయాలని పాలకొండ సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. ఎన్‌కే రాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. పాఠశాల పరిసరాల్లో చోటుచేసుకున్న లోపాలు గుర్తించారు. ఈ తరహా నిర్వహణలో లోపాలు, పారిశుద్ధ్య సమస్యలు సరిచేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ప్రస్తుత సీజన్‌లో విద్యార్థుల ఆరోగ్య భద్రత, భోజన పథక నిర్వహణ కచ్చితంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు, రికార్డుల నిర్వహణ, విద్యార్థుల ప్రమాణాలపై ఆరా తీశారు. తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇటీవల అందించిన జగనన్న కిట్లు, నాడు – నేడు పనుల తాజా స్థితిగతులను పాఠశాల హెచ్ఎం ఎ.జీవమణిని అగిడి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈవో - 2 సీహెచ్ సోంబాబు, సహోపాధ్యాయులు ఉన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కళావతి

సీతంపేట: గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పనకు తన వంతు కృషి చేస్తానని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి హామీ ఇచ్చారు. మండలంలోని మారుమూల ఉన్న పెదవంగర రహదారి నిర్మాణానికి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 70 ప్రధాన రోడ్లు నిర్మించామన్నారు. ఇంకా ఏఏ గ్రామాలకు రహదారులు లేవో గుర్తించి వాటికి కూడా నిర్మాణం చేపడతామన్నారు. రహదారుల నిర్మాణంతో అత్యవసర సమయాల్లో ఉన్న ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఆస్పత్రుకు రోగులను చేరవేయాలన్నా, మార్కెట్‌కు గిరిజనులు పండిస్తున్న అటవీ సంపదను తరలించాలన్నా గతంలో ఇబ్బందులు ఉండేవన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే సమస్య ఉండదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.రాము పాల్గొన్నారు.

చిలకలపల్లిలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే



చిలకలపల్లిలో సర్వే చేస్తున్న బృందం

బలిజిపేట: జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా 8మంది బృందం బలిజిపేట మండలంలోని చిలకలపల్లిలో గురువారం ఆరోగ్య సర్వే నిర్వహించారు. దీనికి సంబంధించిన ప్రశ్నావళి ప్రకారం వివరాలు సేకరించారు. గర్భిణులు, బాలింతలకు అందించిన సేవలు, జాతీయ వ్యాధి నిరోధక టీకాలు అందుతున్న వివరాలు, కుటుంబ నియంత్రణ శాశ్వత తాత్కాలిక పద్ధతులు, ఆరోగ్యశ్రీ, హెల్త్ ఇన్సూరెన్స్ వివరాలు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స, టీనేజ్ బాలికల ఆరోగ్యం, సమస్యలపై అందుతున్న సేవలు, మాతా, శిశు సంరక్షణ కార్డుల వివరాలు, వెల్‌నెస్ సెంటర్ ద్వారా అందుతున్న సేవల వివరాలను సేకరించారు. కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ సన్యాశిరావు, వైద్యాధికారిణి కిరణ్మయి, సీహెచ్ఓ వెంకటరమణ, బృందం సభ్యులు పాల్గొన్నారు.

జీజే కాలేజీ ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డీజీఎస్‌వీ తినాథ్

సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ (ఎఫ్ఏసీ)గా డీజీఎస్‌వీ త్రినాథ్‌ను గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలున్న సీతానగరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పదోతరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులంతా చేరాలని కోరారు. కాలేజీలో అన్ని తరగతులకు అవసరమైన నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నారన్నారు. అలాగే అధ్యాపకుల సహకారంతో ఉత్తీర్ణతశాతాన్ని పెంచడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఇదివరలో ప్రిన్సిపాల్‌గా సేవలందించిన బి.రేణుక, వివిధ ప్రభుత్వ జూనియర్ కాలేజీల అధ్యాపకులు స్థానిక అధ్యాపకులు, ప్రిన్సిపాల్ త్రినాథ్‌కు అభినందనలు తెలియజేశారు.

ముఖ్యమంత్రిని ప్రజలు దీవించాలి



సంక్షేమపథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందజేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమ కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలంతా దీవించాలని కోరారు. ఈ మేరకు గురువారం మండలంలోని కృష్ణారాయపురంలో ఎంపీపీ బి.రమణమ్మ, సర్పంచ్ జి.అన్నంనాయుడు, సచివాలయ కన్వీనరు ఆర్ అప్పలనాయుడు, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు పి.బలరాం నాయుడు ఆధ్వర్యంలో మండల అధికారులు, సచివాలయఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే అలజంగి జోగారావు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమపాలన సాగిస్తోందిని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూర్చాలని ఆశించి పాలకులు, అధికారులు ప్రతిగడపకు వెళ్లి తెలుసుకుంటున్నారన్నారు. అందులో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ఇంటింటికీ వెళ్తున్న సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నవరత్నాలపథకాల వాగ్దానాలను 95 శాతం అమలు చేశారన్నారు. ప్రజలకు శతశాతం అభివృద్ధి జరగాలనే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు బి. చిట్టిరాజు, పార్టీ మండల నాయకులు బి. శ్రీరాములు, వై.గోపాలనాయుడు, ఈదుబిల్లి వెంకటరమణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పీఏసీఎస్‌చైర్మన్‌లు, సచివాలయాల కన్వీనర్లు, పార్టీ ముఖ్యులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ సత్యనారాయణ

మక్కువ: క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. మండలంలోని పాపయ్యవలస పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుపట్టిక, లెసెన్ ప్లాన్లు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి 'నాడు – నేడు, అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, వసతీదీవెన, తదితర కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు.

ఏజెన్సీలో ప్రత్యేక పరిశ్రమలు

సాలూరు: గిరిజనుల అభివృద్ధికి ఏజెన్సీలో ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి డీవీఎస్ఆర్ మూర్తి తెలిపారు. మండలంలోని పట్టుచెన్నేరులో వైఎస్సార్‌క్రాంతి పథం ఏపీఎం గండిపల్లి సింహాచలం ఆధ్వర్యంలో వన్‌ధన్ వికాస కేంద్రాల ప్రతినిధులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అటవీ ఉత్పత్తులను సేకరించి వీడీవీకే ద్వారా సక్రమంగా అమ్మకాలు జరిపితే లాభసాటిగా ఉంటుందన్నారు. వివిధ రకాల ప్రాసెసింగ్ యూనిట్లు వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఐటీడీఏ ఏపీడీ సత్యంనాయుడు, ప్రజాప్రతినిధులు సీదరపు కామి, కూనేటి కుస్సే, డీపీఎం, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.